దేశంలో 'సింధ్ డాక్'.. ప్రపంచంలో 'పెన్నీ బ్లాక్'

సమాచార వ్యవస్థ

సమాచార వ్యవస్థను నాలుగు విభాగాలుగా విభజించవచ్చు.

1. తపాలా వ్యవస్థ
2. టెలీ కమ్యూనికేషన్ వ్యవస్థ
3. పత్రికా రంగం (ప్రింట్ మీడియా)
4. ఎలక్ట్రానిక్ మీడియా

తపాలా వ్యవస్థ

- ప్రపంచంలో మన దేశం అతిపెద్ద తపాలా వ్యవస్థగా పేరుగాంచింది.
- రాబర్ట్ క్లైవ్ భారత్‌లో తొలిసారి పోస్టల్ వ్యవస్థను 1766లో ప్రారంభించారు.
- వారెన్ హేస్టింగ్స్‌తో కలకత్తా జనరల్ పోస్టాఫీస్ 1774లో ప్రారంభమైంది.
- 1837లో కలకత్తా, మద్రాస్, బాంబే ప్రెసిడెన్సీల్లో ఒకేరకమైన తపాలా సేవలను ఆలిండియా సర్వీసుల్లో చేర్చారు.
- 1852లో దేశంలో తొలిసారి 'సింధ్ డాక్' అనే తపాలా బిళ్లను కరాచీలో విడుదల చేశారు.
- ప్రపంచంలో 'పెన్నీ బ్లాక్' అనే తొలి తపాలా బిళ్లను 1840లో బ్రిటన్‌లో ఆవిష్కరించారు.
- పోస్టాఫీస్ చట్టం 1854, అక్టోబర్ 1న రూపొందించారు. పోస్టల్ విభాగం ఏర్పాటు చేశారు.
- 1876లో యూనివర్సల్ పోస్టల్ యూనియన్‌లో భారత్ చేరింది.
- 'మనీ ఆర్డర్ సర్వీస్' 1880లో ప్రారంభమైంది.
- 1884లో పోస్టాఫీసుల్లో బీమా సౌకర్యం సదుపాయం కల్పించారు.
- అలహాబాద్-నైనిటాల్ మధ్య తొలిసారి 1911 లో 'ఎయిర్‌మెయిల్' ప్రారంభించారు.
- 1949లో పోస్ట్, టెలీగ్రాఫ్ బోర్డును ప్రారంభించారు.
- 1964లో ఏషియా పసిఫిక్ పోస్టల్ యూనియన్‌లో చేరింది.
- పిన్‌కోడ్ ఆధారిత బట్వాడా 1972లో ప్రారంభించారు.
- నేషనల్ స్పీడ్ పోస్ట్ సేవలు-1986
- 1990లో పోస్టాఫీసులను కంప్యూటరీకరించారు.
- ఎక్స్‌ప్రెస్ పార్సిల్ సర్వీసు 1994లో ప్రారంభమైంది.
- 1995లో రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏర్పాటు చేశారు.
- 2001లో ఇంటర్నేషనల్ మనీ ట్రాన్స్‌ఫర్ సేవలు ప్రారంభమయ్యాయి.
- 2004, అక్టోబర్ 1తో భారత తపాలా వ్యవస్థ 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా e-post సేవలను ప్రారంభించారు.
- 'ప్రాజెక్ట్ యూరో' 2009లో ప్రారంభమైంది. తపాలా శాఖలో టెక్నాలజీ ఆధారిత సేవలు ప్రజలకు మరింత చేరువ చేయడం ఈ ప్రాజెక్టు ముఖ్య లక్ష్యం.
- టెలిగ్రాఫ్ సేవలను 2013, జూలై 14న పూర్తిగా రద్దు చేశారు.

వివిధ రకాల తపాలా చానళ్లు

- తపాలా సేవలను సత్వరం అందించడానికి కొన్ని ప్రత్యేక చానళ్ల ద్వారా బట్వాడా చేయడం ప్రారంభించారు.
- మెట్రో చానల్ 1994లో ప్రారంభమైంది. దేశంలో మెట్రో నగరాల మధ్య (ముంబయి, కలకత్తా, ఢిల్లీ, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్) బట్వాడా జరుగుతుంది. ఈ చానల్ కోసం ప్రత్యేకంగా 'నీలం రంగు' తపాలా పెట్టెలను ఏర్పాటు చేశారు.
- 1994లో రాజధాని చానల్‌ను ప్రారంభించారు. ఢిల్లీ నుంచి ఇతర ప్రాంతాల బట్వాడా ఈ చానల్ ద్వారా జరుగుతుంది. ఈ చానల్‌కు 'పసుపు రంగు' తపాలా పెట్టెలను ఏర్పాటు చేశారు.
- **గ్రీన్ చానల్:** ప్రధాన నగరాల్లో స్థానికంగా బట్వాడా చేస్తారు. ఇందుకు 'ఆకుపచ్చ' తపాలా పెట్టెలను ఉంచుతారు.
- **బిజినెస్ చానల్ -1994:** వ్యాపార సంబంధిత ఉత్తరాలు, ఇతర బిల్లుల బట్వాడా చేస్తారు.
- **పీరియాడికల్ చానల్:** నెలలో, వారంలో ఒకసారి వెలువడే న్యూస్ పేపర్లు, మ్యాగజైన్ల వంటివి బట్వాడా కోసం దీన్ని ఉపయోగిస్తారు.
- **ఉపగ్రహ చానల్:** మనీ ఆర్డర్లు ఆన్‌లైన్‌లో బదిలీ చేయడానికి ఉద్దేశించిన చానల్ ఇది. దీనివల్ల మనీ ఆర్డర్లు సులభతరం, వేగవంతం అయ్యాయి.
- **బల్క్ మెయిల్ చానల్:** రిజిస్టర్ బిజినెస్ ఉత్తరాల కోసం పని చేస్తుంది.

పోస్టల్ జోన్లు

- భారత తపాలా వ్యవస్థ దేశంలోని అన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలను కలిపి తొమ్మిది పోస్టల్ జోన్లుగా విభజించారు.

1. ఢిల్లీ, జమ్మూకశ్మీర్, హర్యానా, పంజాబ్, చండీఘర్, హిమాచల్ ప్రదేశ్
2. ఉత్తరప్రదేశ్, ఉత్తరాంచల్
3. రాజస్థాన్, గుజరాత్, దాద్రానగర్ హవేలి, డామన్ డయ్యూ
4. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గోవా, ఛత్తీస్‌గఢ్
5. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ
6. తమిళనాడు, కేరళ, లక్షద్వీప్, పుదుచ్చేరి
7. పశ్చిమబెంగాల్, సిక్కిం, ఒడిశా, ఏడు ఈశాన్య రాష్ట్రాలు, అండమాన్ నికోబార్ దీవులు
8. బీహార్, జార్ఖండ్
9. ఆర్మీ పోస్టాఫీస్, ఫీల్డ్ పోస్టాఫీస్

పిన్‌కోడ్స్

- 1972, ఆగస్టు 15 నుంచి తపాలా వ్యవస్థ ఉత్తరాలను సులభంగా గుర్తించి బట్వాడా చేయడానికి పిన్‌కోడ్ విధానం అమలు చేసింది.
- PIN అంటే Postal Index Number
- పిన్‌కోడ్‌లో ఆరు అంకెలను వేయాలి.
- ఎడమ వైపు మొదటి అంకె సంబంధిత జోన్‌ను, ఎడమ వైపు రెండో అంకె సబ్ జోన్‌ను, ఎడమ వైపు మూడో అంకె జిల్లాను, ఎడమ వైపు చివరి మూడు అంకెలు జిల్లాలో బట్వాడా చేయాల్సిన పోస్టాఫీస్‌ను సూచిస్తాయి.

ఇతర ముఖ్యాంశాలు

- దేశంలో ప్రస్తుతం 1,54,939 పోస్టాఫీసులు పని చేస్తున్నాయి.
- ఇవి ప్రతి 21.22 చ.కి.మీ ఒకటి, ప్రతి 8,221 వేల మందికి ఒకటి చొప్పున ఉన్నాయి.
- పోస్టల్ డిపార్ట్‌మెంట్ నినాదం 'డాక్ సేవా జన్ సేవా'.
- PAL (Postal Address Number)ను పిన్ స్థానంలో ప్రవేశపెట్టనున్నారు. PAL లో 8 అంకెలు ఉంటాయి.
- జోన్ నం. 9ను రక్షణ రంగ సర్వీసులకు వాడుతున్నారు.
- ప్రస్తుతం నేపాల్, భూటాన్ 'టు వే మనీ ఆర్డర్ సర్వీస్' పని చేస్తుంది.
- **ఫస్ట్‌క్లాస్ మెయిల్స్:** పోస్ట్‌కార్డ్స్, ఇన్‌ల్యాండ్ లెటర్స్, ఎయిర్ లిఫ్ట్‌లు
- **సెకండ్ క్లాస్ మెయిల్స్:** బుక్ పాకెట్స్, రిజిస్టర్డ్ న్యూస్ పేపర్లు, ఉపరితల రవాణా
- దేశంలో అత్యధిక పోస్టాఫీసులు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నాయి.
- దేశంలో అత్యంత రద్దీగల పోస్టాఫీస్ ముంబయిలో ఉంది.
- పోస్ట్‌కార్డ్ పద్ధతిని రూపొందించింది- రోలెండ్ పాల్
- ప్రపంచంలో అధికంగా మహాత్మాగాంధీపై 80 దేశాలకు పైగా పోస్టల్ స్టాంపులు విడుదల చేశాయి.
- **భారత తపాలా రంగ లోగో:** ప్రస్తుతం అన్ని తపాలా కార్యాలయాల్లో ముదురు ఎరుపు రంగు కవర్‌పై పసుపు రంగులో రెండు గీతలు, అదే రంగులో ఎగురుతున్న పక్షి బొమ్మ లోగోను తీసుకున్నారు.
- ఇందులోని ఎరుపు రంగు శక్తికి, చిత్తశుద్ధికి, పసుపు రంగు శుభానికి, సంతోషానికి, ఆశకు చిహ్నాలు.

టెలీ కమ్యూనికేషన్

- ప్రపంచ టెలీ కమ్యూనికేషన్ రంగంలో భారత్ రెండో స్థానంలో ఉంది.

ముఖ్య ఘట్టాలు

- 1851లో కలకత్తా-డైమండ్ హార్బర్‌ల మధ్య తొలి టెలీగ్రాఫ్ లైన్ వేశారు. మొదటి టెలీఫోన్ లైన్ కూడా ఇదే.
- 1881లో కలకత్తాలో మొదటి టెలీఫోన్ సర్వీస్ ప్రారంభమైంది. కలకత్తాలోనే ఇదే సంవత్సరంలో మొదటి టెలీఫోన్ ఎక్స్ఛేంజ్ ప్రారంభించారు.
- 1900లో టెలీఫోన్, టెలీగ్రాఫ్ సేవలను భారత రైల్వేల వ్యవస్థతో అనుసంధానించారు.
- 1913లో మొదటి ఆటోమేటిక్ ఎక్స్ఛేంజీని సిమ్లాలో ఏర్పాటు చేశారు.
- ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ 1948లో ప్రారంభించారు.
- మొదటి STD సేవలు లక్నో-కాన్పూర్ మధ్య 1960లో ప్రారంభమయ్యాయి.
- 2002లో గ్రామాల కోసం గ్రామీణ సంచార్ సేవక్ పథకం ప్రారంభించారు.
- 2003లో యూనిఫైడ్ లైసెన్సింగ్ విధానం ఏర్పాటైంది.
- ప్రైవేటు రంగంలో STD సేవలు 2000, ఆగస్టు 13 నుంచి ప్రారంభమయ్యాయి.
- 2004లో యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ప్రారంభించారు. దీని కోసం 1885 నాటి భారత టెలిగ్రాఫ్ చట్టాన్ని సవరించారు.
- దేశంలో ప్రస్తుతం మొబైల్ ఇండస్ట్రీల ద్వారా దాదాపు 40 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు.
- దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం భారత్ నెట్ ప్రాజెక్ట్ ద్వారా రెండు దశల్లో 2.5 లక్షల గ్రామ పంచాయతీలను ఫైబర్‌నెట్ ద్వారా అనుసంధానిస్తున్నది.

ముఖ్యమైన టెలికం సంస్థలు

- మహానగర్ టెలీఫోన్ నిగమ్ లిమిటెడ్ 1986లో ప్రారంభమైంది. ముంబై, ఢిల్లీ ప్రాంతాల్లో టెలీఫోన్ సేవలు అందిస్తుంది. డాల్ఫిన్, గరుడ అనే సర్వీసులను అందిస్తున్నది.
- **విదేశ్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (వీఎస్ఎన్ఎల్):** దీన్ని 1986లో ప్రారంభించారు. విదేశాలతో టెలీ కమ్యూనికేషన్ కొనసాగించడం దీని విధి. 2002లో దీన్ని ప్రైవేట్‌పరం చేసి 25 శాతం వాటాను 'టాటా సెల్యూలర్'కు ఇచ్చారు. ప్రస్తుతం వీఎస్ఎన్ఎల్ పెట్టుబడుల ఉపసంహరణ కారణంగా మొత్తం టాటా సెల్యూలర్‌కు వాటాను విక్రయించారు.
- **టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (టీఆర్ఏఐ):** ఇది 1997లో ప్రారంభమైంది. దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు, టెలికం కంపెనీల నియంత్రణ దీని ప్రధాన ఉద్దేశం. టెలిఫోన్ చార్జీలు, టెలిఫోన్ కనెక్టింగ్, ఇతర సర్వీసులపై సమాచారం ఇస్తుంది. ఇది ఒక చట్టపరమైన సంస్థ.
- **భారత్ సంచార్ నిగం లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్):** 2000, సెప్టెంబర్‌లో ప్రారంభించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్‌ను బీఎస్ఎన్ఎల్ కార్పొరేషన్‌గా మార్చారు. ఢిల్లీ, ముంబై తప్ప దేశం మొత్తం టెలీఫోన్ సేవలు అందజేస్తున్నది. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ ప్రభుత్వ కంపెనీల్లో అధిక నష్టాల్లో ఉన్న సంస్థ. ప్రభుత్వం దీన్ని అమ్మకానికి పెట్టింది.

పత్రికా రంగం

- ప్రపంచ పత్రికా రంగంలో భారత్ రెండో స్థానంలో ఉండగా మొదటి స్థానంలో చైనా ఉంది.
- 1780లో జేమ్స్ హిక్కీ ఆంగ్లంలో కలకత్తా నుంచి ముద్రించిన బెంగాల్ గెజిట్ దేశంలోని తొలి వార్తా పత్రికగా నిలిచింది.
- భారత్‌లో 'బాంబే సమాచార్' పత్రిక ప్రస్తుతం వెలువడుతున్నది. ఇది 1822 నుంచి గుజరాతీ భాషలో ముంబయి నుంచి ప్రచురిస్తున్నారు.
- 'సమాచార్ దర్పన్' భారతీయ భాషలో వెలువడిన తొలి పత్రిక.
- హిందీ భాషలో వెలువడిన తొలి పత్రిక ఉదాంత్ మార్తాండ్ (1828). దీని సంపాదకులు జంగల్ కిశోర్ శుక్లా.
- 1953లో మొదటి ప్రెస్ కమిషన్ ఏర్పాటు చేశారు.
- రిజిస్టర్డ్ వార్తా పత్రికలు (అన్ని రకాలు) 1,10,085 ఉన్నాయి.
- అధిక సంఖ్యలో పత్రికలు, మ్యాగజైన్లు హిందీ, ఆంగ్లంలో ముద్రితమవుతున్నాయి.
- అత్యధికంగా రిజిస్టర్డ్ వార్తా పత్రికలు వెలువడుతున్న రాష్ట్రాల్లో వరుసగా ఉత్తరప్రదేశ్, ఢిల్లీ ఉన్నాయి.
- ఒడిశాలో అత్యధికంగా 18 భాషల్లో పత్రికలు వెలువడుతున్నాయి.

ముఖ్యమైన పత్రికలు	ప్రారంభ సం.
బెంగాల్ గెజిట్	1780
టైమ్స్ ఆఫ్ ఇండియా	1838
ది పయనీర్	1865
అమృత్ బజార్	1868
ది స్టేట్స్‌మెన్	1875
ది హిందూ	1878

ముఖ్య న్యూస్ ఏజెన్సీలు

- ప్రస్తుతం దేశంలో 4 న్యూస్ ఏజెన్సీలు పని చేస్తున్నాయి. దేశంలో వెలువడుతున్న పత్రికలకు కావాల్సిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేయడం వీటి ముఖ్య విధి.

1. ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (పీటీఐ)- 1947
2. యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా (యూఎన్ఐ)- 1961
3. సమాచార భారతి
4. హిందుస్థాన్ సమాచార్

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

గ్రూప్-డి, హైకోర్టు పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్

విద్య, ఉద్యోగ సమాచారం

అసిస్టెంట్ లోకో పైలట్‌లో...

దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే జోన్లలో ఏఎల్‌పీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 9900
- **పోస్టు:** అసిస్టెంట్ లోకో పైలట్ (ఏఎల్‌పీ)
- **అర్హతలు,** ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 10
- **వెబ్‌సైట్:**https://rrbsecunderabad.gov.in

ఐఎంయూలో....

ఇండియన్ మారిటైం యూనివర్సిటీ (ఐఎంయూ)లో స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 10
- **పోస్టులు:** అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- **సబ్జెక్టులు:** ఓషన్ ఇంజినీరింగ్, మ్యాథ్స్, మెకానికల్ ఇంజినీరింగ్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 21
- **వెబ్‌సైట్:** https://www.imu.edu.in

వీఎస్ఎస్‌సీలో...

విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (వీఎస్ఎస్‌సీ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 16
- **పోస్టులు:** అసిస్టెంట్ (రాజభాష), లైట్ వెహికల్ డ్రైవర్, హెవీ వెహికల్ డ్రైవర్, ఫైర్‌మ్యాన్, కుక్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 15
- **వెబ్‌సైట్:** https://www.vssc.gov.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : జనరల్ నాలెడ్జ్, నీట్ స్పెషల్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

అరుదైన 'మొసలి క్యాట్ ఫిష్'ను ఏ నదిలో కనుగొన్నారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

1. **ప్రతి సంవత్సరం ప్రపంచ రేడియో దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకొంటారు?**
   1) ఫిబ్రవరి 12 2) ఫిబ్రవరి 13
   3) ఫిబ్రవరి 15 4) ఫిబ్రవరి 20
2. **భారత కాన్సులేట్ జనరల్‌ను ప్రధాని మోదీ, ఫ్రెంచ్ రిపబ్లిక్ అధ్యక్షుడు మేక్రాన్ సంయుక్తంగా ఏ నగరంలో ప్రారంభించారు?**
   1) మారిసెల్లి 2) లియన్
   3) టౌలియస్ 4) పారిస్
3. **ప్రపంచ బ్యాంక్ లాజిస్టిక్స్ పనితీరు సూచిక-2023లో భారతదేశ ర్యాంక్ ఎంత?**
   1) 35 2) 39 3) 38 4) 46
4. **అన్‌సాలిసిటెడ్ కమర్షియల్ కమ్యూనికేషన్ నుంచి వినియోగదారుల రక్షణను మరింత బలోపేతం చేయడానికి టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా టెలికాం కమర్షియల్ కమ్యూనికేషన్స్ కస్టమర్ ప్రిఫరెన్స్‌ను సవరించింది. రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియాను ఏ సంవత్సరంలో స్థాపించారు?**
   1) 1997 2) 1945
   3) 1946 4) 1998
5. **విపత్తుల నుంచి దేశ టెలికాం రంగాన్ని బలోపేతం చేయడంలో ఒక ప్రధాన అడుగుగా విపత్తు నిరోధకత మౌలిక సదుపాయాల కూటమి సహకారంతో ఏ సంస్థ విపత్తు ప్రమాదం, నిరోధకత అంచనా ఫ్రేమ్‌వర్క్‌పై సమగ్ర నివేదికను విడుదల చేసింది?**
   1) టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా
   2) మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ
   3) డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్
   4) భారత సంచార్ నిగమ్ లిమిటెడ్
6. **పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన 2024, ఫిబ్రవరి 13న ప్రారంభమై ఇటీవల వార్షికోత్సవం పూర్తి చేసుకుంది. ఈ కొరవ లక్ష్యం ఏమిటి?**
   1) To provide free electricity to houses holds by facilitating the installation of roof top solar panels
   2) To provide free electricity to agriculture Cultivation
   3) To provide free electricity to industries through solar enabled panels
   4) To provide free electricity to urban areas with initiating solar panels on roof top

7. **2024, డిసెంబర్‌లో దేశ పారిశ్రామిక ఉత్పత్తి సూచిక ఎంత శాతం వృద్ధిని నమోదు చేసింది?**
   1) 4.8 శాతం 2) 4.5 శాతం
   3) 3.3 శాతం 4) 3.2 శాతం
8. **జాతీయ గణాంకాల కార్యాలయం విడుదల చేసిన గణాంకాల ప్రకారం వినియోగదారుల ధరల సూచిక ఆధారంగా రిటైల్ ద్రవ్యోల్బణం డిసెంబర్‌లో 5.22 శాతం నుంచి జనవరిలో ఐదు నెలల కనిష్ఠ స్థాయి ఎంత శాతానికి పడిపోయింది?**
   1) 4.08 శాతం 2) 4.54 శాతం
   3) 3.32 శాతం 4) 4.31 శాతం
9. **దేశంలో అతిపెద్ద ప్రపంచ వస్త్ర ప్రదర్శన అయిన 'భారత్ టెక్స్ 2025'ను కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఏ నగరంలో ప్రారంభించారు?**
   1) లక్నో 2) గ్రేటర్ నోయిడా
   3) ఘరీదాబాద్ 4) హైదరాబాద్
10. **దేశంలో మొదటి స్వదేశీ ఆటోమేటెడ్ బయోమెడికల్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏ నగరంలో ప్రారంభించారు?**
    1) చెన్నై 2) హైదరాబాద్
    3) న్యూఢిల్లీ 4) కోల్‌కతా
11. **ప్రపంచంలో అత్యుత్తమ ఎయిర్-టు-ఎయిర్ క్షిపణుల్లో ఒకటైన ఆర్-37 ఎం క్షిపణిని భారత్ పొందనుది. దీన్ని ఏ దేశం అభివృద్ధి చేసింది?**
    1) చైనా 2) రష్యా
    3) కెనడా 4) ఫ్రాన్స్
12. **లంపీ స్కిన్ డిసీజ్ ఎక్కువగా ఏ జాతి సమూహంలో సంభవిస్తుంది?**
    1) పక్షి 2) పశువులు
    3) క్షీరదాలు 4) ఏదీకాదు
13. **ఇండియా ఎనర్జీ వీక్ మూడో ఎడిషన్ ఎక్కడ జరిగింది?**
    1) జైపూర్ 2) న్యూఢిల్లీ
    3) చెన్నై 4) భోపాల్
14. **అమెరికన్ చిప్ మేకింగ్ టూల్ సరఫరా దిలామ్ రీసెర్చ్ ఏ భారతీయ రాష్ట్రంలో మొత్తం రూ. పది వేల కోట్ల పెట్టుబడితో సెమీ కండక్టర్ తయారీ యూనిట్‌ను ప్రకటించింది?**
    1) తెలంగాణ 2) తమిళనాడు
    3) కర్ణాటక 4) మహారాష్ట్ర

సమాధానాలు

1. 1	2. 1	3. 3	4. 1
5. 3	6. 1	7. 4	8. 4
9. 2	10. 3	11. 2	12. 2
13. 2	14. 3		

1. **2025 స్పోర్ట్స్ స్టార్ ఏసెస్ అవార్డులు ముంబైలో జరగనుంది. ఈ సంవత్సరం అవార్డును 24 విభాగాల్లో ప్రదానం చేస్తారు. వాటిలో ఐదు పాపులర్ చాయిస్, 16 జ్యూరీ అవార్డులు ఉన్నాయి. అవార్డు జ్యూరీకి ఎవరు అధ్యక్షత వహిస్తారు?**
   1) సునీల్ గవాస్కర్
   2) విశ్వనాథన్ ఆనంద్
   3) అంజలి భగవత్ 4) అపర్ణ
2. **ఐపీఎల్ 2025 రాయల్ చాలెంజర్స్ బెంగళూరు నూతన కెప్టెన్‌గా ఎవరిని ప్రకటించారు?**
   1) విజయ్‌కుమార్
   2) యశ్ దయాల్
   3) రజత్ పాటిదార్
   4) మహిపాల్ లోమర్
3. **అదానీ గ్రూప్‌లోని ఏ సంస్థ శ్రీలంక పవన విద్యుత్ ప్రాజెక్టు నుంచి వైదొలిగింది?**
   1) అదానీ టోటల్ గ్యాస్
   2) అదానీ గ్రీన్ ఎనర్జీ
   3) అదానీ పోర్ట్స్
   4) అదానీ గ్రీన్ విండ్
4. **1.2 లక్షల మందికి ఏఐ శిక్షణ ఇవ్వడానికి తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం చేసుకొని హైదరాబాద్‌లో కొత్త క్యాంపస్‌ను ప్రారంభించిన ప్రపంచ దిగ్గజ కంపెనీ ఏది?**
   1) గూగుల్ 2) మైక్రోసాఫ్ట్
   3) యాపిల్ 4) అడోబ్
5. **ఏఐ పరిశ్కారాల అభివృద్ధి, అమలును నడిపించడానికి ఏ రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ వ్యూహాత్మక సహకారాన్ని ప్రకటించింది?**
   1) తెలంగాణ 2) మహారాష్ట్ర
   3) తమిళనాడు 4) ఏపీ
6. **చరిత్రాత్మక మహాకుంభ్ 2025 సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లో స్మారక పోస్టల్ స్టాంపులను విడుదల చేసిన కేంద్ర మంత్రి ఎవరు?**
   1) భూపేంద్ర భాయ్ పటేల్
   2) అశ్విని వైష్ణవ్
   3) జ్యోతిరాదిత్య సింధియా
   4) రామ్ మోహన్ నాయుడు
7. **పార్లమెంటులో ఆదాయపు పన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి ఎవరు?**
   1) రాజ్‌నాథ్ సింగ్ 2) నితిన్ గడ్కరీ
   3) అమిత్ షా
   4) నిర్మలా సీతారామన్
8. **స్వచ్ఛత హి సేవ ప్రచారాన్ని ఏ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది?**
   1) పట్టణాభివృద్ధి శాఖ
   2) పర్యాటక శాఖ
   3) ఎలక్ట్రానిక్స్ అండ్ సమాచార సాంకేతిక శాఖ
   4) అటవీ, వాతావరణ శాఖ
9. **అరుదైన 'మొసలి క్యాట్ ఫిష్'ను ఏ నదిలో కనుగొన్నారు?**
   1) బహిని (గువాహటి)
   2) సరయు (అయోధ్య)
   3) బెట్వా (భోపాల్)
   4) పిండర్ (ఉత్తరాఖండ్)
10. **వార్తల్లో హైలైట్ చేసిన వాంకోమైసిన్ యాంటీబయాటిక్‌ను ఏ రకమైన ఇన్ఫెక్షన్ చికిత్సకు ఉపయోగించారు?**
    1) బ్యాక్టీరియల్ 2) ఫంగల్
    3) వైరల్ 4) ప్రొటోజోవా
11. **సైబర్ సెక్యూరిటీ అండ్ సైబర్ క్రైమ్‌పై హోంమంత్రిత్వ శాఖ పార్లమెంటరీ కన్సల్టేటివ్ కమిటీ సమావేశానికి ఎవరు అధ్యక్షత వహించారు?**
    1) నిత్యానంద రాయ్
    2) మోదీ 3) అమిత్ షా
    4) రాజ్‌నాథ్ సింగ్
12. **థాయ్‌లాండ్‌లో జరిగిన 2025 పారా ఆర్చరీ ఆసియా కప్‌లో భారత్ ఎన్ని పతకాలు గెలుచుకుంది?**
    1) 10 2) 15 3) 8 4) 12
13. **2024 సంవత్సరానికి అవినీతి అవగాహన సూచికలో భారత ర్యాంకు ఎంత?**
    1) 76 2) 93 3) 96 4) 121
14. **2025-26 కాలానికి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు?**
    1) రాకేశ్ సెహగల్
    2) చరణ్‌జోత్ సింగ్ నంద
    3) అతుల్ కుమార్ గుప్తా
    4) అనికేత్ తలాటి
15. **ఐసీసీ చాంపియన్‌షిప్ ట్రోఫీ 2025కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎవరు నియమితులయ్యారు?**
    1) శిఖర్ ధావన్ 2) షేన్ వాట్సన్
    3) టిమ్ సౌథీ 4) సర్ఫరాజ్ అహ్మద్

సమాధానాలు

1. 1	2. 3	3. 2	4. 1
5. 1	6. 3	7. 4	8. 2
9. 1	10. 1	11. 3	12. 4
13. 3	14. 2	15. 1	

1. **ముంబైలో జరిగిన స్పోర్ట్స్ స్టార్ ఏసీఈఎస్ అవార్డు 2025లో ఎవరు స్పెషల్ రికగ్నిషన్ గేమ్‌చేంజర్ అవార్డును గెలుచుకున్నారు?**
   1) జస్పాల్ రాణా 2) జై షా
   3) గుర్‌బక్స్ సింగ్ 4) మేరీ డిసోజా
2. **యూకే, భారత వ్యాపార సంబంధాలకు ఆయన చేసిన కృషికి గాను నటరాజన్ చంద్రశేఖరన్‌కు బ్రిటిష్ ఎంపైర్ గౌరవం యూకే నైట్‌హుడ్ లభించింది. ఆయన ఏ భారతీయ సంస్థకు చైర్మన్‌గా ఉన్నారు?**
   1) అదానీ గ్రూప్
   2) మహింద్రా, మహింద్రా
   3) ఆదిత్య బిర్లా గ్రూప్
   4) టాటా గ్రూప్
3. **ఆదాయపు పన్ను బిల్లు 2025ను సమీక్షించడానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా 31 మంది సభ్యులతో కూడిన సెలెక్ట్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి ఎవరు అధ్యక్షత వహిస్తారు?**
   1) బైజయంత్ పాండ
   2) నిశికాంత్ దూబే
   3) సుప్రియా సూలే
   4) దీపేందర్ సింగ్ హుడా
4. **2025 జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అసాధారణ మహిళలను సత్కరించడానికి అంకితం చేసిన ప్రతిష్ఠాత్మక మూడో ఎడిషన్ కార్యక్రమం 'భారత్ కే అన్‌సంగ్ హీరోస్' అవార్డును ఎంత మంది మహిళలు అందుకున్నారు?**
   1) 30 2) 29 3) 26 4) 19
5. **రెండు దేశాల మధ్య జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో భాగంగా అమెరికా ఏ యుద్ధ విమానాన్ని భారత్‌కు విక్రయించడానికి అంగీకరించింది?**
   1) F-35 Fighter jet
   2) Lockeed martin F-22 raptor
   3) Northrop F-20 tiger shark
   4) Boeing
6. **38వ జాతీయ క్రీడల ఫిబ్రవరి 14న ఉత్తరాఖండ్‌లో ముగిశాయి. 39వ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న రాష్ట్రం?**
   1) మేఘాలయ 2) హర్యానా
   3) మహారాష్ట్ర 4) మధ్యప్రదేశ్
7. **ఫార్వర్డ్ ఫాస్టర్ సస్టెయినబిలిటీ అవార్డు 2025 దక్కించుకున్న సంస్థ?**
   1) కోల్ ఇండియా లిమిటెడ్
   2) గెయిల్ ఇండియా లిమిటెడ్
   3) వోఎన్‌జీసీ
   4) ఎన్‌టీపీసీ లిమిటెడ్
8. **భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో ఎన్ని కోట్ల లాభాన్ని నివేదించింది. ఇది 2007 తర్వాత మొదటిసారి లాభాన్ని నమోదు చేసింది?**
   1) రూ.262 కోట్లు
   2) రూ.260 కోట్లు
   3) రూ.300 కోట్లు
   4) రూ.350 కోట్లు
9. **అఖిల భారత టోకు ధరల సూచిక ఆధారంగా వార్షిక ద్రవ్యోల్బణ రేటు ఎంత?**
   1) 2.37 శాతం 2) 2.16 శాతం
   3) 2.31 శాతం 4) 2.51 శాతం
10. **రుణాలు, అడ్వాన్సులపై ఆర్బీఐ జారీ చేసిన ఆదేశాలను పాటించనందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ బ్యాంకుపై రూ.6.70 లక్షల జరిమానా విధించింది?**
    1) Uj